# సర్వోత్తమమైన మార్గం

## (The Most Excelent Way)

**లేఖన భాగం:** 1 కొరింథీ. 13:1-14:40.

## ఉపోద్ఘాతం

దయచేసి గత పాఠంలోని ఉపోద్ఘాతాన్ని పరిశీలించండి. ఈ పాఠం కొరకైన పాఠ్యభాగం "ఆత్మ సంబంధమైన వరములను గూర్చి" అనే అంశం యొక్క కొనసాగింపుగా వుంది (1 కొరింథీ. 12:1). కొరింథీ సంఘంలో ఈ తొమ్మిది వరాలలో ఒక దానినో లేక ఎక్కువనో తప్పుగా ఉపయోగించే కొంత మంది సభ్యుల ఆత్మీయ బలహీనతతో పని చేస్తున్న పౌలు యొక్క సాహిత్య పరమైన శైలి, ఈ సంఘంలో ఉన్న ఇతర బలహీనతలను సరిచేయడానికి అతడు ప్రయత్నించిన విధానానికి సమానమైనది. ఉదాహరణకు, లైంగిక దుర్నీతి అనే సందర్భంలో, ఒక సభ్యుడు తన తండ్రి భార్యను కలిగియుండిన వాస్తవ సందర్భాన్ని అతడు ఉపయోగించాడు (1 కొరింథీ. 5:1). వివాహ బంధానికి బయట లైంగిక సంబంధం కలిగియుండటంలో తప్పు ఏంటో అతడు చాలా వివరంగా చెప్పాడు (1 కొరింథీ. 6:12-7:31).

"దేవతలనబడే వారిని" ఆరాధించే లోకంలోని ప్రజలతో భౌతికంగా ప్రక్క ప్రక్కనే జీవించు క్రైస్తవులతో అతడు వ్యవహరించిన సాహిత్యపరమైన శైలి కూడా అదే విధంగా వివరంగా ఉంది (1 కొరింథీ. 5:10; 8:5). బలహీన మనస్సాక్షిగల ఒక సంఘసభ్యుని ఉదాహరణను అతడు ఉపయోగించాడు (1 కొరింథీ. 8:1-13). విగ్రహాలకు అర్పించబడిన ఆహారాన్ని తినే సంఘసభ్యుల ఉదాహరణలను అతడు ఉపయోగించాడు (1 కొరింథీ. 10:28). "దయ్యాలకు అర్పించబడి నట్లుగా" అని రెండవ సారి ఖండించబడింది (1 కొరింథీ. 10:20). "విగ్రహములకు బలిగా అర్పించిన వాటి విషయము" అనే అంశము పై ఉండగా, పౌలు ప్రభువురాత్రి భోజన సహవాసాన్ని గూర్చి వివరించాడు (1 కొరింథీ. 10:14-22). విభజన జరిగిన చోట సంఘం కూడుకునే వాస్తవ సందర్భం వివరంగా చెప్పబడింది (1 కొరింథీ. 11:17-34). "మీరు ప్రభువు రాత్రి భోజము చేయుట సాధ్యముకాదు" (1 కొరింథీ. 11:20) అని పౌలు చెప్పాడు. విభజన మరియు సహవాసం అనేవి చీకటి మరియు వెలుగువలే విరుద్ధమైనవి. అవి ఒకదానికొకటి ప్రత్యేకమైనవి. దయచేసి 4వ భాగం, ఐదవ పాఠాన్ని చూడండి.

మన గత పాఠంలో, దేవుని సంఘం క్రీస్తు శరీరంవలె పని చేస్తుందని మనం అర్థం చేసుకున్నాం. శరీరం అనేది పంచుకోవడాన్ని బట్టి కలిసివుంటుంది (ఎఫెసీ. 4:14-16; 1 పేతురు 4:7-11). ప్రభువు సంఘంలో సహవాస స్వభావం ఇదే. దాని స్వభావాన్ని బట్టి, క్రీస్తు శరీరంలో నుండి విభజన బహిష్కరించబడింది (excluded). సహవాసం మరియు అన్యోన్య సహవాసం అనే పదాలు ఒకే గ్రీకు పదం "కొయినోనియా" (koinonia) నుండి తర్జుమా చేయబడ్డాయి. పౌలు తన గత శైలితో అనుబంధంగా, "ఆత్మ సంబంధమైన వరములను గూర్చి" అనే పాఠాన్ని తెలియ జేసాడు. అభ్యాసము మరియు వేదాంతము పన్నెండవ అధ్యాయంలో ఉంచబడింది. నైతికత, ప్రేమ అధ్యాయమైన పదమూడవ అధ్యాయంలో స్థాపించబడింది. పద్నాలుగవ అధ్యాయంలో ఆత్మ సంబంధమైన వరాలను అనైతికంగా ఉపయోగించే సంఘసభ్యుల వాస్తవ సందర్భాన్ని పౌలు ఉపయోగించాడు.

ఒక విధంగా సంఘంలోని ఈ బలహీనతలు వారి "అతిశయించుట"లో కనుపరచ బడ్డాయి. సంఘంలో విభజనకు ఇది దారితీసింది (1 కొరింథీ. 1:10). దేవుని సంఘం విభజన అనే దానిని పరిష్కరించటానికే కొరింథీ పత్రికలు అంకితం చేయబడ్డాయి. దయచేసి 2వ భాగం, రెండవ పాఠాన్ని తిరిగి పరిశీలించండి. ప్రేమ "అతిశయించదు" గనుక, విభజనకు ఒక పరిష్కారంగా ప్రేమ అనే అంశాన్ని పౌలు పరిచయం చేసాడు (1 కొరింథీ. 13:4).

మనం దేవుని సంఘంలో ప్రేమ యొక్క పని చేసే నిర్వచనాన్ని కలిగియున్నాం. క్రింది వాక్యం క్రీస్తు శరీరంవలె పని చేస్తున్న సంఘం వివరణకు ముగింపుగా వుంది.

> *అయితే శరీరములో వివాదము లేక, అవయవములు ఒకదానినొకటి యేకముగా పరామర్శించు లాగున, దేవుడు తక్కువ దానికే యెక్కువ ఘనత కలుగజేసి, శరీరమును అమర్చియున్నాడు. కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవములన్నియు దానితో కూడ శ్రమ పడును; ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితో కూడ సంతోషించును. అటువలె, మీరు క్రీస్తు యొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములై యున్నారు.1 కొరింథీ. 12:25-27.*

అతడు లేక ఆమె "క్రీస్తునందు" దేవుని సంఘంలో ఉన్నారని ఒక వ్యక్తి తెలుసు కునే మార్గమే హృదయం మరియు మనస్సులోని ప్రేమ. వాస్తవానికి, తప్పిదమైన సంఘాలు లేవు. ప్రభువురాత్రి భోజనంవలె, మనం యేసు మరణంతో అన్యోన్య సహవాసంలోను మరియు కూడు కున్న సంఘంతో సహవాసంలోను లేకపోతే, అది ప్రభువురాత్రి భోజనంకాదు. ఒక వేళ ప్రజలు క్రీస్తు శరీరంలోను మరియు ప్రేమలోను పని చేయకపోతే, వారు దేవుని సంఘంకారు. దేవుని జ్ఞానం ప్రకారం, ఒకేఒక దేవుని సంఘం ఉంది. సంఘము క్రీస్తు శరీరంవలె పనిచేసేలా ప్రేమెలా సాధ్యపరుస్తుందో మనం ఈ పాఠంలో అర్థం చేసుకుంటాం.

జ్ఞానంగల ప్రజలు మరియు మేధావులు ప్రేమను గూర్చి అనేకమైన నిర్వచనాలను తెలియజేసారు. పౌలు పరిశుద్ధాత్మ సహాయంతోనైనా ఒక్క మాటలో గాని కనీసం ఒక సంక్లిష్టమైన పదంతో గాని ఒక నిర్వచనాన్ని తెలియజెప్పలేదు. ప్రేమించటానికి నిర్ణయించుకున్న వారిలో

ఉన్న వ్యక్తిత్వ లక్షణాలను మరియు ప్రస్ఫుటమైన గుణ లక్షణాలను పేర్కొనడాన్ని బట్టి అతడు ప్రేమను నిర్వచించాడు. బహుశా, కొరింథీ సంఘసభ్యుల స్వల్ప ఆత్మీయ స్థాయిని బట్టి మరియు వారి తప్పుడు అలవాట్లను బట్టి అదేమి కాదో తెలియజెప్పటంచేత అతడు పలుసార్లు ప్రేమను నిర్వచించాడు.

| | |
|---|---|
| **పద నిర్వచనాలు:** | W.E. Vine's Greek Dictionary (వైన్స్ గ్రీకు డిక్షనరీ) నుండి ఇంగ్లీషు మరియు గ్రీకు పదాలు: |
| **1 కొరింథీ. 13:4:** | |
| ప్రేమ సహించును. | గ్రీకు, "సహనం కలిగియుండుట," మక్రొతుమై (మక్ - రొత్ -ఊ -హెూయి). ఎక్కువ సేపు శ్రమపడటం, బాధనను భరిస్తూ సహించటం, సుదీర్ఘ ఆత్మతో నుండటం. |
| | బాహ్యముగా (విషయాత్మకంగా) - ముందుగానే మోయటం; ఎక్కువ సేపు మోయటం. |
| | అంతరంగముగా (అంశాత్మకంగా) - సహనం; సహనం కలిగియుండుట. |
| ప్రేమ దయ. | గ్రీకు. క్రెస్టెవుమై (క్రస్ట -ఊ -ఒమ్ -ఎయి); ఒకనిని పనికి వచ్చేటట్లు **చూపించుటకు.** ఉపకారంతో ప్రవర్తించుటకు. |
| ప్రేమ మత్సరపడదు. | గ్రీకు. జెలూ (డ్జే - లూ). ఒక విషయం కోసం గాని వ్యతి రేకంగా గాని ఉత్సాహంతో భావనలను కలిగి యుండుట -ప్రభావం, మరుగై యుండుట (అత్యాసక్తి), (కలిగి యుండు) వాంఛ, మత్సరంతో (కదలటం), అసూయ పడటం, అసూయగా ఉండటం. |
| ప్రేమ డంబముగా ప్రవర్తించదు. | గ్రీకు. పెర్పెరెయుమై (పెర్ -పెర్ -యూ -బమ్ -ఎయి). వ్యర్థమైన మహిమ, గొప్పలు చెప్పుకునే వ్యక్తి, దానికదే తన గొప్పను చెప్పుకోవడం. |
| అది ఉప్పొంగదు. | గ్రీకు. ఫుసివూ (ఫూ -సీ -ఊ), ఉబ్బిపోవటం, గర్వంగా అవ్వడం (అహంకారం) ఉప్పొంగటం. |
| **1 కొరింథీ. 13:5:** | |
| అమర్యాదగా నడువదు. | గ్రీకు. అస్కెవోనెవొ (అస్ -కే -వోన్ -ఎహ్ -ఒ), మార కుండా ఉండుట (చర్య) : కన్పించకుండా ప్రవర్తించుట. |
| స్వప్రయోజనమును విచారించుకొనదు. | గ్రీకు. "జెటెఒ" (డ్జే -తె -ఒ),"వెదుకుట" (దేవుడ్ని) ఆరాధించుట, లేదా (జీవితానికి వ్యతిరేకంగా చెడ్డ భావనలో) కుట్రపన్నుట. |
| త్వరగా కోపపడదు. | గ్రీకు. పరొక్సునొ (పర్ -ఒక్స్ -ఊ -నొ), కోపం రేపటం: - తేలికగా పురికొల్పటం, రేపటం. తప్పుచేసిన వేటినీ గుర్తించుకోకపోవడం (NIV). చెడు లేకుండా ఆలోచించటం (KJV). |
| **1 కొరింథీ. 13:6:** | దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. |
| **1 కొరింథీ. 13:7:** | |
| తాళుకొనును (కప్పును). | గ్రీకు. స్టెగొ (స్టెగ్ ఓ), మీద కప్పుటం (సహనంతో మోయ టం); సహించుట, శ్రమపడుట. |
| నమ్మును. | గ్రీకు. పిస్టెఒ (పిస్ట్ -ఊ -ఒ) ; విశ్వాసాన్ని కలిగి యుండటం; విశ్వసించుచు, (నమ్మటానికి) అధీన మవ్వటం, నమ్మకంతో పెట్టటం. |
| నిరీక్షించును. | గ్రీకు. ఎల్పిజొ (ఎల్ -పిడ్ -జొ), ఆశించుట లేదా వశించుట (కలిగి యుండుట) నిరీక్షించటం, నమ్మటం. |
| ఓర్చును. | గ్రీకు. హుపొమెనొ (హూప్ -ఒమ్ -ఎన్ -ఒ). క్రింద ఉండుట (వెనుక). మిగిలియుండుట ; ఉపమానంగా క్రింద నుండి వెళ్లుట అంటే (శ్రమలను) సహించటం, పౌరుషాన్ని కలిగియుండటం, పట్టుదల కట్టుబడి యుండుట, సహించుట, సహనంతో (తీసు కోవటం), శ్రమ పడటం, వెనుక ఉండి కొద్ది సేపు ఆలస్యం చేసి వేచియుండటం. |

## పాఠం

కొరింథీలోని దేవుని సంఘంలోని కొంతమంది సభ్యులకు తొమ్మిది ఆత్మీయ వరాలు ఇవ్వబడినప్పటికీని, వాటిలలో వారు పిల్లలవలె ఆడుతున్న ఒక వరం "భాషల్లో మాట్లాడటం" అని పౌలు ప్రత్యేకముగా చూపించాడు. దయచేసి 1 కొరింథీ. 14:1-33 చదవండి. భాషల్లో మాట్లాడటం అంటే కొంత మంది సంఘసభ్యులు వారు ఎరుగని భాషలో మౌఖిక సంభాషణను జరిగించేలా పరిశుద్ధాత్మచేత శక్తిని పొందటం అని సులభంగా అర్థమయ్యింది. పౌలు వేసే అలంకారిక ప్రశ్న ఇలా ఉంది, "నేను మీ యొద్దకు వచ్చి సత్యమును బయలు పరచవలెననియైనను బోధింపవలెననియైనను మీతో మాటాలడకపోయిన యెడల, నావలన మీకు ప్రయోజనమేమి?" (1 కొరింథీ. 14:6).

లెక్క ప్రకారం ఆసియా మరియు యూరప్‌ల మధ్య ఉన్న కొరింథు పట్టణం ఓ గొప్ప వ్యాపార కేంద్రమై వుండుటవలన, మన ప్రభువు సువార్తీకరణ కార్యక్రమానికి అక్కడ ఓ గొప్ప అవకాశం ఉండే ఉంటుంది. ఈ పనిని జరిగించడానికి ఆయన సంఘం ఆదేశించబడింది (మార్కు. 16:15; 1 కొరింథీ. 15:58; 2 కొరింథీ. 10:15, 16). అపో. కార్య. 2:1-12లో మనం చూస్తున్నట్లుగా, వివిధ జనాంగాల నుండి వచ్చిన యూదులకు బోధించటానికి వీలుగా యేసు అపొస్తలులను ఒక భాషా పాఠశాలలో చేర్పించలేదు. అపొస్తులుడైన పేతురువలె వారంతా ఒకే భాషను మాట్లాడ లేదు, అయితే వారు అతడు మాట్లాడటం వారి భాషలో విన్నారు. మొదట శతాబ్దంలో యేసుక్రీస్తు దేవుని కోసం "సంఘ స్థాపన" పనిలో ఉన్నాడు మరియు ఉపదేశకులకు, బోధకులకు మరియు నాయకులకు సాధారణ విద్య లోపించిన చోట ఆ ఖాళీని పూరించటానికి పరిశుద్ధాత్మ దైవత్వంలో ఒక ప్రముఖ వ్యక్తి అయ్యెను. "కాబట్టి భాషలు విశ్వాసులకు కాదు అవిశ్వాసులకే సూచకమైయున్నవి ప్రవచించుట అవిశ్వాసులకు కాదు విశ్వాసులకే సూచకమైయున్నవి" (1 కొరింథీ. 14:22). కొంత మంది సభ్యులకు వ్యతిరేకంగా పౌలు తన చర్యను సమర్థించుకోవడానికి యెషయా 28:7-13 నుండి దీనికి సమానమైన వివేకం లేని సంభాషణను ఎంచుకున్నాడు:

> *సహోదరులారా, మీరు బుద్ధి విషయమై పసి పిల్లలు కాక దుష్టత్వము విషయమై శిశువులుగా ఉండుడి; బుద్ధి విషయమై పెద్దవారలై యుండుడి. - అన్యభాషలు మాటలాడు జనుల ద్వారాను, పరజనుల పెదవుల ద్వారాను, ఈ జనులతో మాటలాడుదును; అప్పటికైనను వారు నా మాట వినకపోదురు అని ప్రభువు చెప్పుచున్నాడని ధర్మశాస్త్రములో వ్రాయబడియున్నది.*
>
> *1 కొరింథీ. 14:20, 21.*

అవిశ్వాసులు వినకపోవచ్చు, కాని క్రైస్తవులు సభ్యులైయున్న శరీరానికి శిరస్సైన యేసు తన తండ్రివలె ఇలా ఆలోచిస్తాడు, "ఆయన మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించు చున్నాడు" (1 తిమోతి. 2:4). యేసు సువార్తీకరణ పరిచర్య లోక రాజ్య ప్రజలు వింటారో లేదో అనే దానిపై ఆధారపడిలేదు. సువార్తీకరణ అనేది దేవుని సంఘ పరిచర్య. అవిశ్వాసులు విశ్వాసులుగా మారడం ఒక ఆరోగ్యకరమైన బాతువలన ఉత్పత్తి చేసే "బంగారు గుడ్డు" సామెత లాంటిది. ఈ అలంకారములో, సంఘమే బాతు. అయినా సరే, ఈ పత్రిక వ్రాయడంలో పౌలుకుగల ముఖ్య ఆసక్తి ఏమిటంటే సంఘానికి క్షేమాభివృద్ధి కలుగజేసి సంఘాన్ని కట్టడమే (1 కొరింథీ. 14:3, 5, 12, 17, 26, 33). అతడు "బాతు"ను ఆరోగ్యంగా ఉంచాలని ప్రయత్నం చేస్తున్నాడు గనుక యేసు సువార్తీకరణ కార్యక్రమం ఫల వంతముగా ఉంటుంది. పరిశుద్ధాత్మచేత కొంత మంది సభ్యులకు అనుగ్రహించబడిన ప్రవచనాల్లోని తెలివైన వర్తమానం సంఘానికి "క్షేమాభివృద్ధియు హెచ్చరికయు" కలుగజేస్తుందని అతడు నమ్మాడు (1 కొరింథీ. 14:3).

అయినప్పటికి, అది సరిగా అందించబడినట్లయితే, ఆ సందేశమే సువార్తీకరణ సాధనముగా ఉంటుంది:

> *అయితే అందరు ప్రవచించుచుండగా అవిశ్వాసియైనను ఉపదేశము పొందనివాడైనను లోపలికి వచ్చిన యెడల, అందరి బోధవలన తాను పాపినని గ్రహించి, అందరి వలన విమర్శింపబడును. అప్పుడతని హృదయ రహస్యములు బయలుపడును. ఇందువలన దేవుడు నిజముగా మీలో ఉన్నాడని ప్రచురము చేయుచు అతడు సాగిలపడి దేవునికి నమస్కారము చేయును.*
>
> *1 కొరింథీ. 14:24, 25.*

పద్నాలుగవ అధ్యాయంలో మనం చదివే దానికి సందర్భం సంఘం కూడిరావటం (14:26). ఎందుకంటే పాడటం మరియు ప్రార్థన చేయటం అనేవి ప్రస్తావించబడ్డాయి, మనలో కొంతమంది ఆదివారం ఉదయం జరిగే ఒకగంట ఆరాధన సమయంలో వీటిని చూడటం ప్రారంభించవచ్చును. మతప్రజలకు, ఇది సంఘము. దీనిని మనసులో ఉంచుకొని లేఖనానుసారంగా విషయాలు ఎలా జరగాలో ఎలా జరగకూడదో కొంతమంది ఒక జాబితాను రూపొందించుకోవటం ప్రారంభిస్తారు. దేవుని శ్రేష్ఠమైన ఆరాధన కార్యక్రమమును నిర్వహించుటకు యేసు భూమి మీదకు వచ్చాడని ఏదో విధంగా ముగింపుకు వచ్చే ప్రజలు వీరే. ఈ ఆదివారం ఆరాధనను సరైన విధానములో చేసి అదే ప్రభువు సంఘమని చెప్పటం వారి లక్ష్యం. ఒక తరంనుండి మరొక తరానికి అందివ్వబడిన "సంఘమనగా ఏమిటి" అను ఊహకు ఇది ఒక ఉదాహరణ. పౌలు తన పత్రికలో ఇలాంటి సమస్యను పరిష్కరించుటకు ప్రయత్నిస్తున్నాడు. బోధకులు, ఉపదేశకులచుట్టూ తిరిగే మనుష్యులు తరచుగా వారి ఊహలను సువార్తగా అంగీకరికరిస్తారు. ఊహలను రూపొందించటం నేర్చుకొనుటలోభాగం అయితే,మనం దేనినుండి మన ఊహలను అభివృద్ధిపరచుకొంటున్నామో ఆ లేఖనాలయొక్క అధ్యయనాన్ని మనం ప్రతిసారి మెరుగు పరచుకోవాలి.

వారి అతిశయం సమస్యకు అతడిచ్చిన జవాబు ప్రేమ. అలాగే అతిశయ పడుతున్న వారిపై మత్సరపడు చుండిన వారికి అతడిచ్చే జవాబు ప్రేమ. వారు ఒకరి నొకరు ప్రేమించుకోవడం ప్రారంభించిన తర్వాత మాత్రమే వారి అసూయ మరియు కలహం అనేవి ఆగుతాయి (1 కొరింథీ. 3:3). "సర్వోత్తమమైన మార్గము" అనే పౌలు యొక్క గొప్ప పాఠంలో అతడు బోధించిన తీరు ఇదే (1 కొరింథీ. 12:31). ప్రేమ అధ్యాయమైన 13వ అధ్యాయం 12 మరియు 14 అధ్యాయాల మధ్య సరిగా అర్థం చేసుకోబడుతుంది. ఒకే ఆత్మ నుండి వచ్చు ఆత్మీయ కృపావరాలను గూర్చి క్రైస్తవులు ఆలోచించాల్సిన అవసరం లేదు ఎందుకంటే "పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణము కానిది నిరర్థకమగును" (1 కొరింథీ. 13:10). పరిపూర్ణత వచ్చిందా లేక వస్తుందా? పరిశుద్ధాత్మచేత అనుగ్రహించబడిన కృపావరాలు పరిపూర్ణతను ఏర్పరచలేదు, లేకపోతే ప్రభువు వాటిని ఇంకా ఉపయోగిస్తూ వుండేవాడు. పరిశుద్ధాత్మ ద్వారా కొంతమంది సభ్యులుపొందిన వరాలను గూర్చి

మనం అంత ఎక్కువగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఈ కార్యక్రమం సమాప్తి చేయబడినది.

పన్నెండవ అధ్యాయములోని ఆత్మసంబంధమైన వరాల జాబితా ఎప్పుడు ముగుస్తుంది లేక ఇంతకుముందే ముగిసిందా? అను ఇలాంటి ప్రశ్నలతో కొందరు సమయాన్ని గడుపుటకు ఇష్టపడుతున్నారు. వారికెంత ఆసక్తి ఉన్నప్పటికి, చర్చ ముగింపు మన ప్రేమను పెంచుకోవటానికి ఏ మాత్రం సహాయపడదు. సంఘంలోని సమస్యలను పరిష్కరించే అభివృద్ధి ప్రక్రియ ప్రేమ మాత్రమే. కొన్ని సందర్భాలలో జ్ఞానం "ఉప్పొంగ జేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధికలుగజేయును" (1 కొరింథీ. 8:1). క్రైస్తవులు సంఘమవుటవలన, ఈ ప్రేమ మన ప్రతిఒక్కరిలో ప్రభావవంతంగాను మరియు ఫలవంతంగాను ఉండాలి. అపొస్తలుడైన పేతురు మన కోసం దీనిని గూర్చి 2 పేతురు 1:4-11లో పని చేసాడు. దేవుని దైవిక స్వభావం ప్రేమ (1 యోహాను 4:11-17). మానవ ఆత్మలు దేవుని దగ్గర నుండి వచ్చాయి. మనము మరియు ఇతర ప్రజలు ప్రేమస్వరూపియైన దేవుని పోలికలో రూపింపబడ్డాము కాబట్టి మనం ఇతరులను అసహ్యించుకోకూడదు.

ప్రేమ (అగాపే)ను మన గుర్తింపుగా లేకుండా మన తీర్పు దినాన్ని గూర్చి మనం సులభంగా నిశ్చయత కలిగియుండలేము. క్రైస్తవులు ప్రేమను వృద్ధిపరచుకుంటారు. మన ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చాయి కాబట్టి దేవుని స్వభావంలోనికి మారడమే మన గురి (మత్తయి 5:48; యాకోబు 3:9). మన తీర్పు సమయంలో కృప కోసం చూడటానికి మనం వెర్రివారం కాకూడదు -ఆ రోజు చర్చ అంతయు "ప్రేమ చేత చేయబడిన క్రియలను" గూర్చి ఉంటుంది (1 కొరింథీ. 13:1-3; 2 కొరింథీ. 5:10). ఇప్పుడు క్రైస్తవులు "వెలి చూపు వలన కాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నారు" (2 కొరింథీ. 5:6). "ఇప్పుడు అద్దములో చూచినట్టు సూచనగా చూచు చున్నాము; అప్పుడు ముఖాముఖిగా చూతుము. ఇప్పుడు కొంత మట్టుకే యెరిగి యున్నాము; అప్పుడు నేను పూర్తిగా ఎరుగబడిన ప్రకారము పూర్తిగా ఎరుదుగుదును" (1 కొరింథీ. 13:12). పౌలు ఈ మాట చెప్పినప్పుడు అతడు తన మనస్సులో ఇతర విషయాలను కూడా కలిగియుండియుండవచ్చు, కాని ఇది చాలా విధాలుగా తీర్పుదినానికి సరిగ్గా సరిపోతుంది. దేవుని యొద్ద నుండి వచ్చిన ఆత్మను అభివృద్ధి పరచుకోవడానికి మనం వాంఛకలిగియున్నాం, ఇప్పుడు అది మన "స్వభావం"గా ఉంది. మన న్యాయాధిపతిగా యేసును కలుసుకున్నప్పుడు ఆయన వ్యక్తిత్వంలో ఉన్నామని తెలుసుకుంటాము (మత్తయి 7:23; హెబ్రీ. 9:27, 28). "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" (యోహాను 17:3).

స్వార్థరహిత ఉద్దేశాలతో ఇతరులను ప్రేమించటంవలన మన "స్వభావం"లో ప్రేమను అభివృద్ధిపరచుకోవడం అనేది మన విశ్వాసం మరియు నిరీక్షణ కంటే గొప్పది. మన విశ్వాసంలోని కేంద్ర స్థానమైన మన ప్రస్తుత నిరీక్షణను మనం పొందినప్పుడు, విశ్వాసం మరియు నిరీక్షణ "మనమెవరము" అనేదానిలో ఇక ఎంతమాత్రం ఒక భాగంగా ఉండవు. మన ఆత్మలు మన దేహాలను విడిచి పెట్టిన తరువాత ప్రేమ మిగులుతుంది; కాబట్టి, "వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే" (1 కొరింథీ. 13:13). మనం ఇప్పుడు పరలోకంలో దాచుకుంటున్న ధననిధి ఇదే (మత్తయి 6:20).

మనం ఇతరుల కోసం చేసేది ప్రేమతో చేస్తున్నామా లేదా మన స్వంత "నీతి కార్యాన్ని" మనుష్యులకు కనబడాలని చేస్తున్నామా అనే వాటి మధ్య స్వార్థరహిత ఉద్దేశాలు వ్యత్యాసాన్ని చూపిస్తాయి (మత్తయి 6:1). దయచేసి 1 కొరింథీ. 13:1-3 చదవండి. అన్యభాషలు మరియు ప్రవచనం అనే వరాలతో నింపబడిన ఈ సభ్యులు వాటిని ప్రేమతో కలుపకపోతే, అది వారికి వ్యక్తిగతంగా ప్రయోజనం చేకూర్చదు. వారు తమ "ఆత్మ"లో ప్రేమను పొందలేరు. క్రైస్తవులు ఇతరులకు సహాయం చేయటంవలన ప్రయోజనాన్ని పొందుతారు. మనం మన వ్యక్తిత్వంలో "చెప్పశక్యము కాని వరము" అయిన ప్రేమను అభివృద్ధి పరచుకుంటాము (2 కొరింథీ. 9:15).

క్రీస్తు శరీరంలో మనం పని చేయడానికి ఎంచుకున్న విధానంలో మన సామర్థ్యాలను ఉపయోగించి సంఘానికి క్షేమాభివృద్ధి కలుగజేయాలనే ప్రయత్నాలు కొన్ని సమయాల్లో విఫలమవు తున్నట్లు కనబడవచ్చు, ప్రేమ విఫలం కాదు. ఇతరులను ఏది బలపరుస్తుందో, ఓదారుస్తుందో మరియు ప్రోత్సాహిస్తుందో దానిని చేయుటలో శుద్ధమైన ఉద్దేశాలతో మనం సేవజేస్తుండగా, మనం అభ్యసించే నాణ్యమైన ప్రేమను మనం పొందుతాము. మనం ప్రజలను ప్రేమిస్తాం, కాబట్టి మనల్ని మనం ప్రేమించుకొంటాము. మనలను మనం ప్రేమించుకొంటున్నట్లయితే, మనలను మనం పరిశీలించుకొన్నప్పుడు మన తప్పును సరిజేసుకొంటాము (2 కొరింథీ. 15:5). ప్రేమలో ఆధారం కలిగిన మన ఉద్రేక వైఖరులను ఎల్లప్పుడూ బలపరచుకోవాల్సిన అవసరం ఉంది (మత్తయి 5:4, 7, 9, 10; 1 థెస్స. 4:9, 10). కొన్ని సందర్భాలలో మన సేవల కొరకు మన వీపుతట్టి ప్రోత్సాహించటం మహిమ కొరకైన మన సహజ అవసరతను తృప్తిపరుస్తుంది; అయినప్పటికి, ఈ "వీపుతట్టడం" మన ప్రవర్తన కొరకైతే, మనం సమస్యలో పడతాము. ఇది మన "ఆట స్థలాన్ని" మారుస్తుంది. ఈ ప్రవర్తన పదమూడవ అధ్యాయములో వివరించినట్లు ప్రేమ కార్యంకాదు. మన ప్రవర్తనకు లాభమేమీ లేదు. వ్యక్తిగత లాభాపేక్షతో కాకుండ, తమ్మును తాము ప్రేమించుకొనలేని వ్యక్తులు, ఇతరులను ప్రేమించ సమర్ధులు కారు. పదమూడవ అధ్యాయములో ప్రేమ అను మాటకు గ్రీకులో తర్జుమా చేయబడిన "అగాపే" యొక్క నిర్వచనం ఇది కాదు.

కొంత మంది సభ్యులు పిల్లలవలె ఆలోచిస్తున్నారు గనుక వారు పరిశుద్ధాత్మ నుండి పొందిన వరాలను లేదా బహుమానాలను సరిగ్గా వాడేలా సంఘంలోని మనుష్యులకు సహాయం చేయడానికి పద్నాలుగో అధ్యాయంలో పౌలు అనేక అలంకారిక ప్రశ్నలను ఉపయోగించాడు. యౌవనస్థులైన పిల్లలు పునాది వేయబడే స్థాయిలో నేర్చుకునేవారైయుండగా, అతడు సూచనలిచ్చే స్థాయిలో తన బోధ అంతటిని "క్రమపద్ధతిలో" వారి స్థాయికి తీసుకు వచ్చాడు (1 కొరింథీ. 14:27-31). ఇదంతయు "సమస్తమును మర్యాదగాను క్రమముగాను జరుగనియ్యుడి" (1 కొరింథీ. 14:40) అను శీర్షిక క్రిందకు వచ్చింది. "అందరు నేర్చుకొనునట్లును అందరు హెచ్చరిక పొందునట్లు" (14:31). "దేవుడు సమాధానమునకే కర్త కాని అల్లరికి కర్త కాడు" (14:33). మానవ శరీరం మరియు ప్రకృతంతయు దేవుని క్రమానికి అనుగుణంగా నడచుకొంటుంది. క్రీస్తునందున్న దేవుని సంఘం క్రొత్తనిబంధనలోని జీవనియమం ప్రకారం పని చేయడానికి కష్టపడేదైయుండాలి. మనం ప్రతి సభ్యునిలో ఉన్న ప్రేమ గుణాన్ని బట్టి "దైవత్వము" ద్వారా క్రీస్తు శరీరముగా ఒకటిగా చేయబడ్డాము.

"దేవుడు అల్లరికి కర్తకాడు" అనే దానిని "స్త్రీలు సంఘములలో మౌనముగా ఉండవలెను" అనే దానితో పౌలు కలిపాడు (14:34). ఒక శతాబ్దం క్రితం, "లోక రాజ్యం"లోని ప్రజలు సహితం ఈ ప్రకటనను చూసి "కనుబొమలను ఎగురవేయడం" తప్ప దానికి మించి వారేమీ ప్రతిస్పందించలేదు. ఈ రోజు, అపొస్తలుడైన పౌలు యొక్క పేరెన్నికగల స్త్రీ వ్యతిరేక వైఖరిపై జయాన్ని పొందినట్లు ప్రపంచంలోని స్త్రీలందరూ వేడుక చేసుకుంటున్నారు. ఈ పత్రికలోని ఈ భాగంలో స్త్రీల స్వేచ్ఛ గాని పురుష అహంకారం గాని అంశం కాదు; కాబట్టి, మనం ఆ అంశాల్ని వాదించు కోవడానికి మేధావులకు మరియ తత్వవేత్తలకు వదిలిపెడదాం.

పరిశుద్ధుల కూడికలో సమాధానాన్ని నిర్వహించటమే పౌలు యొక్క ఆసక్తియై యుండెను. మనం అడుగవలసిన ప్రశ్నలు ఏమిటంటే: భాషల్లో మాట్లాడటానికి తమ సామర్థ్యంతో ఆడుకుంటున్న పురుష సభ్యులున్న కొరింథీ సంఘ గజిబిజి కూడికలను గూర్చి మాత్రమే యేసు పట్టించుకున్నాడా? లేదా ప్రభువు సంఘంలోని అన్ని కూడికలలో సమాధానాన్ని నిర్వహించటం గురించి ఆయన పట్టించుకున్నాడా? ఈ ప్రకటన పౌలు జ్ఞానమా? లేదా అతడు ఈ వర్తమానాన్ని పరిశుద్ధాత్మ ద్వారా పొందాడా (1 కొరింథీ. 2:12, 13)? ఎప్పుడు, ఎక్కడ సంఘములోని స్త్రీలు ప్రవచించారు (1 కొరింథీ 11:4)? ఒక స్త్రీ యొక్క భర్త కూడికలలో పాలుపొందకపోతే సంఘంలో తన పనిని గూర్చిన విషయాన్ని ఆమె ఎలా విచారించాలి? దయచేసి 4వ భాగం, ఆరవ పాఠాన్ని మరలా చూడండి.

"నేను మీకు వ్రాయుచున్నవి ప్రభువు యొక్క ఆజ్ఞలని" అతడు మనకు తెలియ పర్చాడు (14:37). ఒక్క విషయం మాత్రం స్పష్టంగా ఉంది; క్రమాన్ని నిర్వర్తించటంలో నాయుకులకు కష్టమైతే కొరింథీ సంఘ కూడికలలోని కొన్ని భాగాలలో స్త్రీ సభ్యులు మౌనంగా ఉండటం తప్ప ఇంకేమీ చేసినా ప్రభువు ఆజ్ఞను దిక్కరించినట్లు అవుతుంది. ఇది మరికొన్ని ప్రశ్నలను లేవనెత్తుతుంది: స్త్రీలు గట్టిగా పాడటానికి అనుమతించ బడ్డారా? లేదా అందరితో కలిసిపాడవచ్చా? గట్టిగా పాడుటకు లేక అసలు పాటలు పాడుటకు స్త్రీలు అనుమతింపబడ్డారా? లేక "స్త్రీలు మౌనముగా ఉండవలెను" అని పౌలు చెప్పినప్పుడు తన మనస్సులో గల కూడికలో వారు పాటలు పాడుతూ ప్రార్థిస్తున్నారా (14:15-17)? ఒక ప్రశ్న మరొక దానిని లేవనెత్తుతుంది మరియు సాతాను మనలను మోసపరిచేలా వాడికి అవకాశం ఇచ్చినట్లవుతుంది (2 కొరింథీ. 2:11).

ఆరో పాఠంలో చెప్పబడినట్లుగా, మనం అధ్యయనం చేసే లేఖనం న్యాయ బద్ధమైన నియమాన్ని గట్టిగా కోరేటప్పుడు మనం విశాల జీవ నియమాల ప్రసన్నతను నిర్వహించాల్సిన అవసరం ఉంది. దయచేసి క్రింది సూత్రాలను ఆలోచించండి:

> *"దేవుడు సమాధానమునకు కర్త గాని అల్లరికి కర్త కాడు."* *1 కొరింథీ. 14:33.*
>
> *"ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెనని కోరుచున్నాము."* *1 కొరింథీ. 11:3.*
>
> *"అన్ని విషయములయందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయదగినవి కావు. అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు క్షేమాభివృద్ధి కలుగజేయవు. ఎవడును తన కొరకే కాదు, ఎదుటి వాని కొరకు మేలు చేయ చూచు కొనవలెను."* *1 కొరింథీ. 10:23, 24.*
>
> *"మీలో ధర్మశాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడు వారెవరో వారు క్రీస్తులోనుండి బొత్తిగా వేరు చేయబడియున్నారు, కృపలో నుండి తొలగిపోయి యున్నారు.* *గలతీ. 5:4.*

కొంత మంది ఇంకా ఇలా అడగవచ్చు, "మంచిది ఇంతకీ నియమం ఏమిటి?" ఇది 12-14 అధ్యాయాలలో ఉన్న సంగతి, సంఘం క్రీస్తు శరీరంవలె పని చేస్తుంది. ఈ ఉద్దేశాన్ని అర్థం చేసుకోవడం కోసం పన్నెండవ అధ్యాయంలో ఉన్న రూపకాలంకారం మన స్వంత శరీరమే. గనుక, మనకున్న నొప్పిని ఆపడానికి మన డాక్టర్‌ను నియమాన్ని అడిగితే, అప్పుడు అతడు/ఆమె మన శరీరాల కొరకైన దేవుని ప్రకృతి నియమం ప్రకారం మనల్ని సరిచేయడానికి నియమాన్ని ఎంచు కుంటారు. మన స్వభావమైయున్న మన ఆత్మల కొరకైన దేవుని జీవ నియమం ప్రకారం దేవుని సంఘంలో ప్రజలందరూ పని చేస్తారు. పదమూడవ అధ్యాయంలో ఉన్న నియమం ప్రేమ. ఆదాము నుండి మోషే వరకు "జీవ నియమం" పాపుల్ని ఒప్పింపజేయలేదని మనం జ్ఞాపకం చేసుకొనవలసిన అవసరం ఉంది. మరణం ఇంకా ఏలుతుంది, కాని మానవాళిలో ఉన్న పాప

మరణముల సమస్యను మోషే ధర్మశాస్త్రం పరిష్కరించలేదు (రోమా 5:13, 14; 7:7). మోషే ధర్మశాస్త్రం గాని, లేక దేశానికి సంబంధించి అలాంటి ఒక నియమాన్ని తయారు చేయడం గాని, ఒక పురుషుడు తన కుటుంబానికి శిరస్సుగా ఉండటానికిగల తన హక్కును గూర్చి అతిశయించడాన్ని ఆపదు. అతడు భర్తగా మరియు తండ్రిగా తన పాత్రలో పని చేసేలా ప్రేమ చేస్తుంది (ఎఫెసీ. 5:22-6:4). తన భర్తపై అధికారాన్ని చెలామణి చెయ్యాలని కోరే స్త్రీని ధర్మశాస్త్రం ఆపదు. పురుషులపై అధికారాన్ని చెలామణి చెయ్యాలని కోరే స్త్రీలను దేవుని కొరకైన ప్రేమ మరియు ఆమె పురుషునికి సహకారిగాను అలాగే కుటుంబంలో తల్లిగాను ఉండే పాత్ర సరిచేస్తాయి (1 తిమోతి 2:11-15).

పౌలు యొక్క అపొస్తలత్వాన్ని తక్కువగా చూడాలని ప్రయత్నించే వారి కోసం మరియు ప్రభువు ఆజ్ఞలను సవాలు చేయగోరే ధైర్యం గలవారు ఎవరైనా మనలో ఉంటే, వారి కోసం అతడు ముగింపులో రెండు అలంకారిక ప్రశ్నలను చూపాడు; "దేవుని వాక్యము మీ యొద్ద నుండియే బయలు వెళ్లెనా? మీ యొద్దకు మాత్రమే వచ్చెనా?" (1 కొరింథీ. 14:36).

## చర్చ కోసం ప్రశ్నలు

1. పౌలు తన గత సాహిత్యపరమైన శైలిని 1 కొరింథీ. 12-14 అధ్యాయాలకు ఏ విధంగా అన్వయించాడు?
2. "సంఘం యొక్క స్వభావాన్ని బట్టి విభజన బహిష్కరించబడింది" అని ఏ భావంలో చెప్పబడగలిగింది?
3. దయచేసి ఇక్కడున్నది సత్యమో, అసత్యమో చెప్పండి. "ప్రజలు గనుక క్రీస్తు శరీరంలో పని చేయకపోతే, వారు దేవుని సంఘం కారు."
4. ప్రేమను నిర్వచించటానికి పౌలు వాడిన పద్ధతి ఏమిటి?
5. పౌలు దాదాపు పద్నాలుగవ అధ్యాయమంతటిని కొంత మంది సంఘసభ్యులు దుర్వినియోగపరుస్తున్న ఆత్మీయ కృపావరాన్ని గూర్చి అంకితం చేసాడు. ఆ ఆత్మీయ కృపావరం పేరు తెల్పండి.
6. పైన చెప్పబడిన మీ జవాబులో ఉన్న ఆ వరాన్ని ఉపయోగించడానికి కొంతమంది సభ్యుల్ని పరిశుద్ధాత్మ ఏ ఉద్దేశంతో బలపరుస్తున్నాడు?
7. వారొక వేళ నిర్వహించాలని కోరి సువార్తీకరణ కార్యక్రమాన్ని జరిగించడానికి ఒక వేళ ప్రజలు వినడం లేదని సువార్తీకరణ కార్యక్రమాన్ని ఆపివేయడానికి ప్రభువు సంఘ సమాజంలోని సభ్యులకు నిర్ణయించుకునే ఆధిక్యత ఉందా?
8. సంఘం అనే పదం సాతాను రాజ్యంలో నుండి క్రీస్తు రాజ్యంలోనికి బయటకు పిలువబడిన ప్రజల్ని సూచిస్తుంది. ఈ ప్రజలు ఒక ప్రత్యేక ఉద్దేశంతో కూడుకున్న కూడుకోకపోయినా సంఘమైయున్నారు. అయితే పద్నాలుగవ అధ్యాయంలో పౌలు చెప్పిన మాటలు ఏ సందర్భంలో అర్థం చేసుకోబడాలి, కూడుకున్న సందర్భంలోనా లేదా కూడుకోని సందర్భంలోనా?
9. "వారంలోని మొదటి రోజు" దేవుని ఆరాధించుట సంఘంలోని ఇతర కార్యకలాపాలతో ఎలా సరితూగుతుంది?
10. ప్రేమ బలపరచగలిగే కొరింథీ సంఘంలోని సభ్యుల బలహీనతలలో కొన్నిటిని పేర్కొనండి.
11. పరిశుద్ధాత్మ చేత అనుగ్రహించబడిన యేసు యొక్క కృపా వరాలు ముగించ బడినప్పుడు దానిని నిశ్చయించడం కోసం నేటి క్రైస్తవులు ఎక్కువ సమయం వెచ్చించాల్సిన అవసరం ఎందుకు లేదు?
12. పరిశుద్ధాత్ముని నుండి వచ్చిన వరాలు ఎందుకని ముగించబడ్డాయి అనే దానికి యుక్తిగల జవాబు ఏమిటి?
13. ఒక క్రైస్తవునిలోగల ప్రేమలక్షణం తీర్పు దినాన ఒక ప్రాముఖ్యమైన అంశంగా ఎలా ఉంటుందో వివరించండి.
14. మనం ఏమైయున్నామో దానిలో ప్రేమ ఒక భాగంగా ఎలా మారుతుందో వివరించండి.
15. క్రీస్తు శరీరమందలి సభ్యులుగా ప్రేమను ఆధారంగా చేసుకుని ప్రణాళిక వేసి చేయాలనుకున్న కార్యక్రమాలు కొన్ని సార్లు విఫలం కావచ్చు. అయితే ప్రేమ ఎన్నడూ విఫలం కాదని పౌలు ఎందుకు చెప్పగలిగాడు?
16. మనం ఇతరుల కోసం చేసే క్రియలు పదమూడవ అధ్యాయంలోని ప్రేమతో జరిగించేవా కావా, తేడాను తెలిపేది ఏమిటి?
17. పద్నాలుగవ అధ్యాయంలో పౌలు పరిష్కరించాలని వ్రాస్తున్న ఆచరణాత్మక సమస్య ఏమిటి?
18. సంఘం కూడుకునే చోట "స్త్రీలందరూ మౌనంగా ఉండాలి" అని చదవబడే ఒక బోర్డును తగిలించడంలో తప్పేమిటి? లేదా అసలు బోర్డు తగిలించవచ్చా?